## పీహెచ్‌సీ డాక్టర్ల ప్రమోషన్ల పోరాటానికి సీఐటీయూ మద్దతు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 13–?ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 15 నుండి 20 సంవత్సరాలుగా గ్రామీణ ప్రజలకు సేవలు అందిస్తున్న డాక్టర్ల న్యాయమైన ప్రమోషన్ డిమాండ్లకు యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.?డిమాండ్లు న్యాయసమ్మతమైనవిగా పేర్కొంటూ, సమ్మె చేస్తున్న డాక్టర్లకు మద్దతుగా యూనియన్ జిల్లా కమిటీ డిఎం అండ్ హెచ్ఓ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసింది. గ్రామీణ వైద్య సేవల్లో పీహెచ్‌సీ వైద్యుల కృషిని యూనియన్ కొనియాడింది.?ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. నాగరాజు, జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, యూనియన్ నాయకులు పి. రత్నమ్మ, కె. పద్మావతి సహా ఇతర నాయకులు మరియు సభ్యులు పాల్గొన్నారు.


## ప్రజా సమస్యల త్వరిత పరిష్కారం లక్ష్యం: డిఆర్ఓ రాముగాయక్

### పిజిఆర్ఎస్‌లో 188 దరఖాస్తులు స్వీకరణ



నంద్యాల, అక్టోబర్ 13:?ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సంతృప్తికర స్థాయిలో, వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) రామునాయక్ అధికారులను ఆదేశించారు.?సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.?ఈ సందర్భంగా డిఆర్ఓ రామునాయక్ మాట్లాడుతూ... ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును జవాబుదారీతనంతో పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీలతో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి క్లియర్ చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని, అధికారులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి 'బియాండ్ ఎస్ఎల్ఏ'లోకి వెళ్లకుండా నిర్దిష్ట కాల పరిమితిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.?ఈ కార్యక్రమంలో మొత్తం 188 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారం కోసం డిఆర్ఓకు దరఖాస్తులు సమర్పించారు.?కాలేదని ఫిర్యాదు చేశారు.?స్వీకరించిన ఈ సమస్యలన్నింటినీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ డిఆర్ఓ ఆదేశాలు జారీ చేశారు.

## శ్రీ మహానందీశ్వర స్వామి హుండీ ఆదాయం: 86 రోజుల్లో రూ. 63.84 లక్షల కానుకలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 13–?సుప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీ మహానందీశ్వర స్వామి వారి దేవస్థానం హుండీ లెక్కింపు ద్వారా భారీ ఆదాయం సమకూరింది. సోమవారం కార్యనిర్వహణాధికారి (ఈవో), ఉప కమిషనర్ ఎన్.శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో దేవస్థాన అభిషేక మండపం నందు నిర్వహించిన ఉభయ ఆలయముల హుండీల లెక్కింపులో గత 86 రోజులకు గాను భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ. 63,84,938/- రూ ఆదాయం వచ్చినట్లు ఈవో శ్రీనివాస రెడ్డి తెలిపారు.?అంతేకాకుండా, హుండీలలో భక్తులు రెండు (2) అమెరికా డాలర్ల కరెన్సీని కూడా సమర్పించినట్లు అధికారులు వెల్లడించారు.?ఈ హుండీ లెక్కింపు కార్యక్రమానికి దేవాదాయ శాఖా తరుపున నంద్యాల జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్ స్పెక్టర్ హరిచంద్ర రెడ్డి హాజరయ్యారు. దేవస్థానం ఏ.ఈ.వో. మధు , పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, నీలకంఠేశ్వర రాజు, సుబ్బారెడ్డి ముఖ్య అర్చకులు రాఘవ స్వామి మరియు ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.?వివిధ జిల్లాల నుండి వచ్చిన శ్రీ బాలాజీ సేవా ట్రస్ట్, తిరుమల బాలాజీ సేవా సమితి, భ్రమరాంబ సేవ సమితి, శ్రీ నాగేంద్ర దుర్గా దత్త సాయి సేవ సమితి సేవకులు మరియు భక్తులు ఈ లెక్కింపు ప్రక్రియలో పాల్గొని సహకరించారు.

# వైఎస్ఆర్‌సీపీ నేతృత్వంలో కదం తొక్కిన మహిళలు

## ప్రజా సంఘాలు. ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్







విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 13–?: రాష్ట్రంలో కల్తీ మద్యం విచ్చలవిడిగా అమ్ముడవుతూ అమాయక ప్రజల ప్రాణాలను బలిగొంటోందని ఆరోపిస్తూ... దానిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం నంద్యాల జిల్లాలోని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కార్యాలయం వద్ద వైఎస్ఆర్‌సీపీ మహిళా నేతలు, కార్యకర్తలు, ప్రజా సంఘాల మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.?మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నేతృత్వంలో పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళలు సంబంధిత అధికారులకు వినతిపత్రం సమర్పించారు.?తీవ్ర ఆరోపణలు:?వైఎస్ఆర్‌సీపీ మహిళా నాయకులు మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నకిలీ మద్యాన్ని ఏరులై పారిస్తోందని, మంచినీరు దొరకని చోట కూడా మద్యం లభ్యమవుతోందని విమర్శించారు. కల్తీ మద్యం కారణంగా అనేక మంది ప్రాణాలు కోల్పోవడం, కుటుంబాలు రోడ్డున పడటం చూస్తూ కూడా ఎక్సైజ్ శాఖ మంత్రి చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. కల్తీ మద్యం నియంత్రించలేని మంత్రి తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.?సామాజిక భద్రతకు విఘాతం:?బడి, గుడి అనే తేడా లేకుండా అడుగడుగునా బెల్టు షాపులను ఏర్పాటు చేసి మద్యం అమ్ముతున్నారని, మద్యం సేవించిన వారు విచక్షణ కోల్పోయి మహిళలను వేధించడం, చిన్నారులపై అత్యాచారాలు, దాడులు చేయడం వంటి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ మద్యం మహిళల పుస్తెలతో ఆడుకుంటున్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వం, తక్షణమే ప్రజల మానప్రాణాలను కాపాడి, రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.??కల్తీ మద్యాన్ని నియంత్రించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వెంటనే కట్టడి చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు, ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.?ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ చైర్ పర్సన్ మాభున్నిసా, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వైఎస్ఆర్సిపి మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ శశికళ రెడ్డి, ఇతర జిల్లా, మండల స్థాయి వైఎస్ఆర్‌సీపీ నేతలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రధాని పర్యటన చరిత్రాత్మకంగా నిలవాలని అభిరుచి మధు పిలుపు

## జీఎస్టీ సంస్కరణలు ప్రజల ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తాయి





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 13–ఈ నెల 16వ తేదీన భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి ఉమ్మడి నంద్యాల?కర్నూలు జిల్లాల పర్యటనను పురస్కరించుకుని, నంద్యాల మునిసిపల్ టౌన్ హాల్‌లో సోమవారం జరిగిన కూటమి నేతల సన్నాహక సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి టీడీపీ, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు మాట్లాడుతూ ?"ప్రధాని నరేంద్ర మోడీ గారు తొలిసారిగా ప్రధానమంత్రి హోదాలో నంద్యాల నేలపై అడుగుపెడుతున్నారు. ఇది మన జిల్లా ప్రజలకు గర్వకారణం. ఆయన పర్యటనను చరిత్రాత్మకంగా నిలుపుదాం" అని పిలుపునిచ్చారు. అభిరుచి మధు మరింతగా మాట్లాడుతూ, "సూపర్ సిక్స్ పథకాలు సూపర్ సక్సెస్ కావడం ప్రజల విశ్వాసానికి నిదర్శనం. ఈ విజయానికి రాష్ట్ర నాయకత్వం తో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా కీలకం" అని పేర్కొన్నారు. "జీఎస్టీ సంస్కరణలు చిన్న వ్యాపారుల నుంచి పెద్ద వ్యాపారుల వరకు అందరికీ మేలు చేస్తాయి. ప్రజల ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తాయి. ఈ ప్రయోజనాలను ప్రజలందరికీ చేరవేయడం మన కర్తవ్యం" అని బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మదు అన్నారు. బిజెపి టిడిపి, జనసేన నేతలు మాట్లాడుతూ, అక్టోబర్ 16న కర్నూలు జిల్లా నన్నూరులోని రాగమయూరి వెంచర్ వద్ద జరిగే మహాసభకు ప్రజలు విస్తృతంగా హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంత్రి ఎన్ ఎమ్ డి ఫరూక్. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి. నంద్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మదు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బుర్లా రామాంజనేయులు, శాప్ చైర్మెన్ అనిమి రవి నాయుడు, టిడిపి నియోజకవర్గ పరిశీలకులు ఆలం నరసానాయందు, జనసేన సమన్వయకర్త సుధాకర్, జిల్లా అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "నరేంద్ర మోడీ పర్యటనను విజయవంతం చేసి, నంద్యాల జిల్లాకు కేంద్ర ప్రాధాన్యతను తీసుకురావడం మనందరి బాధ్యత" అని అభిరుచి మధు పిలుపునిచ్చారు.

## మోడీ పర్యటనకు శ్రీశైలం చేరిన నంద్యాల శానిటేషన్ సిబ్బంది

### శుభ్రతలో రాజీ లేకుండా చర్యలు : కమిషనర్ బి.శేషన్న





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 13–ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఈ నెల 16వ తేదీన శ్రీశైలం పుణ్యక్షేత్రానికి పర్యటనకు రానున్న నేపథ్యంలో, నంద్యాల మున్సిపల్ శానిటేషన్ విభాగం నుండి ప్రత్యేక బృందం శ్రీశైలం చేరింది. మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న ఆదేశాల మేరకు 65 మంది శానిటేషన్ వర్కర్లు, 5 మంది సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు, ముగ్గురు మేస్త్రీలు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సోమవారం శ్రీశైలం చేరారు. మోడీ పర్యటన సందర్భంగా ఆలయ పరిసరాలు, ప్రధాన రహదారులు, వీఐపీ మార్గాలు, విశ్రాంతి కేంద్రాలు, భక్తుల సమూహ ప్రాంతాలు పూర్తిగా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపడుతున్నారు. కమిషనర్ బి.శేషన్న మాట్లాడుతూ ?౧ "ప్రధానమంత్రి పర్యటన సమయంలో ఎలాంటి అపరిశుభ్రత లేకుండా చూడటం మా ప్రధాన లక్ష్యం. నంద్యాల శానిటేషన్ బృందం పూర్తి నిబద్ధతతో పనులు నిర్వహిస్తోంది," అన్నారు. పర్యవేక్షణ కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, ప్రతి రోజు రెండుసార్లు పరిశుభ్రత పరిస్థితులను నివేదించాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## మోడీ సభపై మంత్రి ఫరూక్ సమీక్ష


### కర్నూలులో ప్రధాని బహిరంగ సభ ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 13–? : ఈ నెల 16వ తేదీన కర్నూలు జిల్లా, నన్నూరు టోల్ ప్లాజా దగ్గర గల రాగ మయూరి వెంచర్ల వద్ద జరిగే భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్.ఎండి ఫరూక్ అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ రివ్యూ మీటింగ్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి సభకు సంబంధించిన ఏర్పాట్లు, భద్రతా ప్రమాణాలు, జన సమీకరణ, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై మంత్రి ఫరూక్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రధాని పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.?ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి బహిరంగ సభను చరిత్రలో నిలిచిపోయేలా విజయవం తం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.?ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బి శేషన్న. అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ వెంకట దాస్. ఇతర శాఖల అధికారులు మరియు పత్తిపాడు శాసనసభ్యులు రామాంజనేయు లు, శాప్ చైర్మన్ రవి నాయుడు, నంద్యాల నియోజకవర్గ పరిశీలకులు ఆలం నర్సం నాయుడుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## నేడు సూర్య దేవాలయంలో దత్తాత్రేయ స్వామికి అనఘాష్టమి వ్రతం..

విభారె న్యూస్ అక్టోబర్ 13 కర్నూలు జిల్లా ప్రతినిధి..జయ గురుదత్త శ్రీ గురుదత్తశ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ వారి దివ్య ఆశీస్సులతో శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవాలయంలో, స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర ఆశ్వయుజ బహుళ అష్టమి నాడు అనగా, 14-10-2025 మంగళవారం ఉదయం 9:00 గం"లకు శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి ప్రధానంగా అనఘాష్టమి వ్రతం నిర్వహించబడును. ఈ వ్రతం చేసుకోవడం వల్ల గురు బలం పెరుగుతుంది ఉద్యోగము, వివాహము లో ఆటంకాలు తొలుగుతాయి, విద్య బుద్ధులు కలుగుతాయి, వైవాహిక జీవితంలో సమస్యలు తొలిగిపోయి, సకల కష్టాల నుండి విముక్తి పొంది స్వామి వారి అనుగ్రహం కలుగుతుంది. అనఘాష్టమి వ్రతం ప్రధానముగా -1116/-సామూహికంగా -200/-సంకల్పం -116/-వివరములకు సంప్రదించవలసిన నెం:-జి. ప్రద్యుమ్న కుమార్ శర్మ9963876235దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు.8896123777ఆఫీసు ల్యాండ్ ఫోన్ నెంబర్.08518-234388.



## గాంధీజీ లక్ష విగ్రహాల తయారీకి విరాళాల సేకరణ

చండూరు, అక్టోబర్ 13 : గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ స్వర్ణోత్సవాల సందర్భంగా నల్లగొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీజీ విద్యాసంస్థల్లో "గాంధీజీ లక్ష విగ్రహాల సేకరణ" కార్యక్రమాన్ని గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి సోమవారం గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గాంధీజీ విద్యాసంస్థల నుండి పది విగ్రహాలకు గాను రూ.15 వేలు అందించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టి గాంధీజీ విగ్రహాల తయారీకి అవసరమైన ఆర్థిక వనరులను సమీకరించనున్నట్లు చెప్పారు. ఈ విగ్రహాల న్నింటినీ హైదరాబాద్‌లో నిర్వహించే ప్రత్యేక ప్రదర్శన కార్యక్రమంలో ప్రజలకు అందుబాటులో తీసుకొస్తామన్నారు

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190